# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12ఆదివారం05 జనవరి2025

Digital Edition


# ప్రజలకు సీఎం రేవంత్ మూడు వరాలు

## జనవరి 26 నుంచి అమలు



ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త సంవత్సరం వేళ మూడు వరాలు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలని రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ చెప్పారు.వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించాలని నిర్ణయం తీసుకున్నామని, ప్రస్తుతమున్న రూ.10వేల రైతు భరోసాను రూ.12వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చెప్పారు.భూమిలేని వ్యవసాయ రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12 వేలు.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమి లేని రైతుకూలీలకు ఇస్తామని చెప్పారు.రేషన్ కార్డు లేనివారికి నూతన రేషన్ కార్డులు ఈ నెల జనవరి 26వ తేదీ నుంచి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.మూడు పథకాలను జనవరి 26తేదీ నుంచి ప్రారంభిస్తామని సీఎం చెప్పారు. రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పథకాలు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం వివరించారు.వ్యవసాయ యోగ్యం కాని భూములకు (మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్యఅవసరాలకు ఉపయోగించే భూములు, నాలా కన్వర్టెడ్ భూములు, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూములకు) రైతు భరోసా వర్తించదని సీఎం చెప్పారు.ప్రభుత్వ ఆదాయం పెంచడం, ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానం అని ఆయన పేర్కొన్నారు.పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో 588 కారుణ్య నియామకాలకు క్యాబినెట్ ఆమోదించింది.ములుగు గ్రామపంచాయతీని ములుగు మున్సిపాలిటీగా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది.



# 150 కి.మీ. ఈదిన మహిళ..

ప్రజా గొంతుక డెస్క్ 30 ఏళ్లకే అనేక రకాల నొప్పులతో బాధ పడేవారికి ఆదర్శంగా నిలిచింది. ఆమె పేరే గోలి శ్యామల. ప్రస్తుతం శ్యామల వయసు 52 ఏళ్లు. ఈ ఏజ్‌లో కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు అంటు చాలా మంది వైద్యుల చుట్టు తిరుగుతారు. శ్యామల మాత్రం అలా కాదు.. తన రూటే సపరేటు.. ఈ వయసులో సముద్రంలో 150 కి.మీ. ఈదింది. గత నెల 28న విశాఖ సముద్రతీరం నుంచి కాకినాడ తీరం వరకు కోరమండల్ ఒడిస్సీ ఓషన్ స్విమ్మింగ్ సంస్థ ఆధ్వర్యంలో సాహసయాత్ర ప్రారంభించారు. ఇందులో పాల్గొన్న శ్యామల.. సముద్రంలో రోజుకు 30 కిలోమీటర్ల చొప్పున 150 కి.మీ. ఈదింది. ఈ సందర్భంగా చాలా మంది ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "నేను సామర్ల కోటలో పుట్టి పెరిగాను. మాది చిన్న రైతు కుటుంబం. కానీ.. ఈ రోజు స్విమ్మింగ్‌లో విశాఖ పట్నం నుంచి కాకినాడ వరకు వచ్చాను. నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. ఇది నా రెండేళ్ల కల. ఎంతో కఠిన శ్రమ పడ్డాను. తిండి విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఎంతో కఠినంగా మనసు, శరీరాన్ని నిగ్రహించుకుని, ఓ క్రమశిక్షణతో ట్రై చేశాను. రోజుకు పది నుంచి 20 కిలోమీటర్ల మేర స్విమ్మింగ్ ప్రాక్టీస్ చేశాను. యోగా, జిమ్, స్విమ్మింగ్ చేస్తూ ఇది సాధించాను." అని గోలి శ్యామల వెల్లడించారు.

# గంగూలీ కుతూరు ధైర్యానికి ఫిదా

ప్రజా గొంతుక డెస్క్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా వార్తలలో ఉంటున్నాయి. కొంత మంది నెగ్లీజెన్సీగా వాహనాలు నడిపించడం వల్ల అమాయకులు బలౌతున్నారు.కొంత మంది చేసే పనుల వల్ల ఇతరులు మాత్రం డెంజర్ లో పడుతున్నారు.

అయితే.. ప్రస్తుతం ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తాగివాహనాలను నడిపించడం, మైనర్ లు ఎక్కువగా వాహనాలు నడిపించడం వల్ల ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తొంది. అయితే... టీమిండియా మాజీ కెప్టెన్ గంగూలీ కూతరు ఇటీవల రోడ్డు ప్రమాదం నుంచి వెంట్రుక వాసిలో బైటపడ్డట్లు తెలుస్తొంది.

కోల్ కతాలోని డైమండ్ హార్బర్ రోడ్డు బెహలా చౌరస్తా ప్రాంతంలో శుక్రవారం సనా ప్రయాణిస్తున్న కారును బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టినట్లు తెలుస్తొంది. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవర్ పక్కన సనా గంగూలీ కూర్చున్నట్లు తెలుస్తుంది. బస్సు కారును ఢీకొట్టి స్పీడ్ గా వెళ్లిపోయినట్లు తెలుస్తొంది. అయితే.. గంగూలీ కూతురు.. కారును ఛేజ్ చేసి.. మరీ నిందితుడ్ని పట్టుకున్నట్లు తెలుస్తొంది.గంగూలీ కూతురు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారంట. అక్కడకు సమయానికి చేరుకుని నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తొంది. అయితే.. అంతటి టెన్షన్ ను పెట్టే సమయంలో కూడా సనా ప్రదర్శించిన ధైర్య సాహసాలకు నెటిజన్లు ఫిదాఅవుతున్నారు. గంగూలీ బిడ్డ సనపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే.. ప్రస్తుతం పోలీసులు దీనిపై విచారణ చేపట్టినట్లు తెలుస్తొంది.



# నిరాహార దీక్షలో ప్రశాంత్ కిషోర్..

ప్రజా గొంతుక డెస్క్ జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్ కిషోర్ బీహార్ పబ్లిక్ సర్వీసెస్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. జనవరి 2 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.పాట్నాలోని గాంధీ మైదాన్‌లో గత రెండు రోజుల నుంచి ఆయన దీక్షను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ దీక్ష చేస్తున్న ప్రాంతం సమీపంలో ఆయనకు చెందిన కోట్ల విలువైన ఖరీదైన వ్యాన్ పార్క్ చేసి ఉంది. ఈ వ్యాన్‌లో కిచెన్, బెడ్ రూమ్, ఏసీతో సహా సకల సౌకర్యాలు ఉన్నాయి. ఈ క్రమంలో పేపర్ లీకేజ్ అయి నష్టపోతున్న అభ్యర్థుల మద్దతుగా ప్రశాంత్ కిషోర్ చేస్తున్న నిరాహార దీక్ష నిజం కాదని, ఆయన ఆ దీక్ష చేస్తున్నట్లు నటిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలో జన్ సూరజ్ పార్టీ అధికార ప్రతినిధి వివేక్ ఈ వివాదంపై స్పందించారు. 'లగ్జరీ వ్యాన్‌కు సంబంధించినది సమస్య కాదు. అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. నిరాహార దీక్ష చేస్తున్న ప్రశాంత్ కిషోర్ పరువు తీసేందుకు రాజకీయ ప్రత్యర్థులు వ్యానిటీ వ్యాన్‌ను ఉపయోగించుకుంటున్నారు. విద్యార్థులకు న్యాయం కోసం వారి డిమాండ్లపై దృష్టి సారించాలి' అని అన్నారు.



# జగన్ మళ్లీ ప్రజల్లోకి రావడం మంచిదే

ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం జగన్ మళ్లీ ప్రజల్లోకి వస్తే మంచిదేనని మంత్రి నారా లోకేష్ ఉన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించేందుకు విజయవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లిన ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.జగన్ ప్రజల్లోకి వచ్చి సమస్యలు తెలుసుకోవడంలో తప్పులేదు. ఇప్పుడు రోడ్లు కూడా మంచిగా వేశాము. గతంలో లాగా హెలికాప్టర్‌లో కాకుండా ఇప్పుడు జగన్ నిర్భయంగా రోడ్లపైకి రావచ్చున్నారు. అలాగే మాజీ సీఎం జగన్ వచ్చి మేం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలు చూడాలని కోరుతున్నామని ఈ సందర్భంగా లోకేష్ చెప్పుకొచ్చారు.గత ప్రభుత్వంలో మాదిరి మాది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కాదని.. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుంది. 4వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ చెప్పుకొచ్చారు.



# ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు నిర్వహించిన డిప్యూటీ మేయర్


ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ ఉద్యమకారుడు జనం మెచ్చిన నాయకుడు జన హృదయ నేత నాయకుడు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు జన్మదినం సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,లావణ్య మెడికల్ స్టోర్ ప్రోపరేటర్ ఏ. రమేష్ తో కలిసి డిజైర్ సొసైటీ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేసి చిన్న పిల్లలు సమక్షంలో కేకు కట్ చేసి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాజు అభిమానులు శేఖర్, వినయ్, వెంకటేష్, గణేష్, నరేష్, వసంత్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు దూసుకెళ్లిన కారు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 4:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది.వెల్దుర్తి నుండి శివంపేట వైపు వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లి పంట పొలాల్లోకి పడింది. వెల్దుర్తికి చెందిన డాక్టర్ శ్రీకాంత్ అతని భార్య డాక్టర్ లక్ష్మీ సంగారెడ్డి వెళ్తున్నగా టైర్ పంచర్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో ఇద్దరు బయటపడ్డారు. రోడ్డు మరమ్మత్తులు జరుగుతుండడమే కారణమని స్థానికులు అంటున్నారు. రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నా వాహనదారులు.

# ఎమ్మెల్యే నాయిని ఆదేశాల మేరకు మోహన్ కుటుంబాన్ని పరామర్శించిన నాయిని నీలిమ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి



:హనుమకొండ 58వ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు మట్టపెల్లి మోహన్ ఇటీవలే పరమాపదించగా నేడు వారి స్వగృహం వడ్డేపల్లిలో మోహన్ చిత్రపటానికి నివాళీలు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి.వారి వెంట డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సుధాకర్,నాయకులు తాళ్లపెల్లి మేరీ,రవీందర్,మందల.సమ్మయ్య విజయ్,నేహాల్ తదితరులు ఉన్నారు.

# పెద్ద చెరువు కట్ట రోడ్డు మరమ్మత్తులకు మోక్షం ఎప్పుడో?

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 4 :



మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట బీటీ రోడ్డు గుంతల మయంగా అవడంతో చెరువు కట్ట పైనుండి సుమారుగా అయిదు ఆరు గ్రామాలకు వెళ్లే వాహనదారులు,ప్రయాణికులు నిత్యం ఇబ్బందులకు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. కావున సంబంధిత అధికారులు రోడ్డు మరవద్దు పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పేదలకు సేవలందిస్తున్న డా.మహేష్ కి యూత్ కాంగ్రెస్ సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న శ్రీ మహాదేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పేదలకు అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ సేవలు అందిస్తున్న డా.మహేష్ కి శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు రవి, సుధాకర్ బాబు ఘనంగా సన్మానించారు. డా.మహేష్ సేవలను ప్రశంసిస్తూ, పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేతలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక/ రంగారెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులుచంద్రన్ గుట్ట కుమార్ (ఎస్ /ఓ చెన్నయ్య) - ?17,000,చంద్రన్ గుట్ట దామోదర్ (ఎస్ /ఓ ఆగమయ్య) - ?19,000,ఈ మొత్తాలు సిఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరయ్యాయి. శనివారం నాడు ఈ చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్,చొరవతో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే. చంద్ర రెడ్డి,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.చెక్ అందుకున్న చంద్రన్ గుట్ట కుమార్ మరియు చంద్రన్ గుట్ట దామోదర్ తమ ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో సహాయపడిన ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు . వేం?కటేష్ గౌడ్,దండు ఇస్తారీ,కే. జీవన్ గౌడ్,మోహన్ నాయక్,అనేగౌని శ్రీధర్ గౌడ్,కుమార్ యాదవ్,డి. బిక్షపతి,రాజశేఖర్ రెడ్డి,నజీర్,మహేష్,సమీర్,మీడియా సెల్ అధ్యక్షుడు నీళ్ల శ్రీధర్ గౌడ్,ఈ కార్యక్రమం పెద్దగోల్కొండ గ్రామ ప్రజల్లో విశేష స్పందన పొందింది. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు అభినందించారు.




# విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

మంత్రి సీతక్కకు వీఆర్ఏ జేఏసీ వినతి

ప్రజా గొంతుక, /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మధురాపురం గ్రామంలో వీఆర్ఏ జేఏసీ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మరియు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి తమ గోడును వివరించారు. వారు జీఓ నెం. 81 ప్రకారం 61 సంవత్సరాలు వయస్సు పైబడిన విఆర్ఏల వారసులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా, వీఆర్ఏ జేఏసీ నాయకులు పెంటయ్య, శేఖర్, హరి శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, శివశంకర్ తదితరులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. వారు వివరించడంతో 2020లో ప్రభుత్వం పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ నిర్ణయాలను అమలు చేయడం లేదని తెలిపారు.విఆర్ఏల పరిస్థితి,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఏల్లో, జీఓ 81 ప్రకారం 16,758 మంది రాబోయే పోస్టులలో సర్దుబాటు చేయబడ్డారు.మిగిలిన 3,797 మంది విఆర్ఏల వారసులు 16 నెలలుగా ఉద్యోగ ఉత్తర్వులు కోసం వేచి చూస్తున్నారు.అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయి. కొందరు మానసిక ఒత్తిడి వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 280 మంది విఆర్ఏలు మరణించారు.మంత్రితో చర్చ మంత్రి సీతక్క మాట్లాడుతూ, "మీరెత్తిన సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటాను" అని హామీ ఇచ్చారు.విఆర్ఏ జేఏసీ, వారసులకు ఉద్యోగాలు అందించడం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని, ఆ కుటుంబాలు ఆర్థికంగా గట్టెక్కుతాయని అభిప్రాయపడ్డారు.విఆర్ఎల కుటుంబాలు తమ సమస్యలు పరిష్కరించాలని, 61 సంవత్సరాల వయస్సు పైబడిన విఆర్ఏల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 04

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై జక్కుల పరమేష్ ను బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, లతా లక్ష్మారెడ్డి, మారేపల్లి నందం ,వలపదాస్ చంద్రమౌళి, కరణ్ బాబు,సంజీవరావు, మారేపెల్లి మోహన్, పాపారావు ,రవీందర్ రెడ్డి, ఆదిరెడ్డి, కొమ్ముల రాకేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా లూయిబ్రేల్ 216.జన్మదిన వేడుకలు.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి 04/01/25.

అంధుల కోసం లూయీ బ్రేల్ ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిని కనుగొన్న అక్షర ప్రధాత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో లూయీ బ్రెల్ 216 వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల సౌకర్యార్థం విద్యను అభ్యాసించుటకు బ్రెయిలీ లో అక్షరాలను కనుగొన్న వ్యక్తి అని అన్నారు. దివ్యంగులకు, అంధులకు ప్రభుత్వం చేయూత నిస్తున్నదని తెలిపారు. ఎన్నికల్లో అంధులు తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు బ్రెయిలీ లిపి లో బ్యాలెట్ పేపర్ ను కూడా ఎన్నికల కమీషన్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా గ్రంధాలయం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణా రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ వారిచే బ్రెయిలీ లిపి లో ప్రచురించబడిన బ్రేల్ క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి.డి.పి.ఒ. రోచిష్మ , దివ్యంగుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఒక కోటి 80 లక్షల నిధులు అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి-4-25 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్ లోని పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి కొరకు ఒక కోటి 80 లక్షల రూపాయలు నిధులతో శ్రీకారం చుట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి పనులు నెలరోజులు లోపట పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, మరియు స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంతంగి మాధవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన హృదయ నేత గండూరి కృపాకర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 4) సూర్యాపేట:

చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, జనహృదయనేత గండూరి కృపాకర్ జన్మదిన వేడుకలు కృపాకర్ మిత్రుల ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద 45 వ వార్డులో శనివారం కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనహృదయనేత, పట్టణంలోని 45వ వార్డులో ఎవరికైనా ఏ ఆపద వచ్చిన నేనున్నాను అనే భరోసాతో ఆదుకునే గుణం సేవా తత్పురుడు గండూరి కృపాకర్ అని అన్నారు. కరోనా సమయంలో కూడా ఉచిత అన్నదాన నిర్వహించి ప్రజల మన్ననలను పొందాడని తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించి భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీలా వంశీ, రాచకొండ శ్రీను, జూలకంటి నాగరాజు, కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, బెజగం ఫణి, శ్రీరంగం రాము, బజ్జూరి శ్రీనివాస్, వంగవీటి రమేష్, కొండ శ్రీను, జడిగల శేఖర్, సోమ గాని వీరన్న, గణేశ్, ప్రభాకర చారి, నామ వేణు, కొప్పు మహేష్, ఇస్మాయిల్, కుక్కడపు భిక్షం, కొప్పు సందీప్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో సామాజిక మార్పును తీసుకొచ్చామని,ఆర్థికపరమైన మార్పులు తీసుకురావాలంటే ఇంకా కొంత సమయం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.రాష్ట్రంలో సంక్షేమాన్ని,అభివృద్ధిని ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని అన్నారు.ఉద్యోగుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని,వారికి నష్టం కలిగించే పనులు ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ,క్యాలెండర్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ,క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఉద్దేశించి మాట్లాడారు.గత పదేళ్లలో పరిపాలన వ్యవస్థను భ్రష్టు పట్టించారు.మేం అధికారంలోకి రాగానే పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించే ప్రయత్నం చేశాం.తెలంగాణ ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటి తారీఖు జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం.ఈ ప్రభుత్వం కష్టకాలంలో బాధ్యతలు చేపట్టింది.ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోవడంతో కొన్ని సమస్యలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ప్రభుత్వంలో కనీస అవసరాలకు ప్రతీ నెల రూ.22,500 కోట్లు అవసరం ఉండగా,రూ.18,500 కోట్లు మాత్రమే ఆదాయం వస్తోంది.ఇంకా రూ.4,000 కోట్ల లోటు ఉంటోంది.వచ్చే ఆదాయంలో రూ.6,500 కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు,ఇతర అవసరాలకు చెల్లిస్తున్నాం.మరో రూ.6,500 కోట్లు ప్రతి నెల అప్పులు చెల్లిస్తుండగా,మిగిలిన రూ.5,500 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.నిజానికి ప్రభుత్వం అన్నీ సక్రమంగా నిర్వహించాలంటే నెలకు రూ.30 వేల కోట్లు అవసరం ఉంటుంది.ఈ ప్రభుత్వం మనందరిది.ఆదాయాన్ని పెంచుకునేందుకు ఉద్యోగుల సహకారం కావాలి.సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి.ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి ధర్నాలు,ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదు.చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి.ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని ఒక కార్యాచరణ ప్రకారం ప్రభుత్వం పరిష్కరిస్తుంది.కొందరు రాజకీయాల కోసం నిరసనలు,ధర్నాలకు ప్రేరేపిస్తున్నారని,అలాంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.సర్వశిక్షా అభియాన్ కేంద్ర ప్రభుత్వ పథకం కింద పనిచేస్తోంది.అందులో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేసే అవకాశం లేదు.ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఉన్నా ప్రభుత్వానికి చేయలేని పరిస్థితి.నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే న్యాయస్థానాల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# క్రీడల పోటీలు... ప్రజల్లో ఐక్యతను పెంచుతాయి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పెద్ద ఎలికిచర్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

క్రీడల పోటీలు ప్రజల మధ్య ఐక్యతను చాటుతాయని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం జిల్లేడు చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రామంలో గత ఐదు యేండ్లు గా క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయని, నేటితరం యువకులు, బాల బాలికలు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడారంగంలో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని, అందుకు గ్రామస్తుల సహకారం కూడా ఉండాలని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హఫీజ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ సర్పంచ్ బాబూరావు, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, మానయ్య, రాములు నాయకులు జబ్బార్, శేఖర్, పాండు, నర్సింలు, వెంకట్రాములు, మోతిలాల్, సలీం, జబ్బార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గౌస్, శేఖర్, సత్యం, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం పోస్టుల సంఖ్యను పెంచాలని,గ్రాస్ శాలరీ అమలు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రికి ఏఐటీయూసీ వినతి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో వెల్లడించిన పోస్టులకు అదనంగా పోస్టులను పెంచడం ద్వారా వైద్య ఆరోగ్యశాఖలో గత 18 సంవత్సరాలుగా పనిచేయుచున్న రెండవ లకు న్యాయం చేయడం అవుతుందని ఎక్కువ మందికి రెండవ లకు ఉద్యోగం అవకాశం వస్తుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించి ఎక్కువ పోస్టులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర సెకండియర్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో నేడు వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మంత్రికి వివరిస్తూ దాదాపు 5000 మంది రెండవలు రాష్ట్రంలో గత 18 సంవత్సరాలుగా తమ సేవలను ప్రభుత్వానికి ప్రజలకు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని ఎక్కువ పోస్టులను పెంచడం ద్వారా వీరికి అర్హత పరీక్షలో ఉద్యోగం చేయ అవకాశం ఏర్పడుతుందని వారు తెలియజేశారు, గ్రామీణ స్థాయిలో పేదలకు ఆరోగ్య సేవలు అందించి కారణాల లాంటి కష్ట సమయంలో సైతం రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రికి తెలియజేశారు. వయోపరిమితి వలన పరీక్షకు అర్హత లేని వారికి గతంలో ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ప్రకారం వీరికి 100%గ్యాస్ శాలరీ ఇవ్వాలని,10 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్,10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్,10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ లను అమలు చేయాలని వారు కోరారు.అనేక సంవత్సరాల తర్వాత ఎన్నో ఆశలతో రెండవ ఏఎన్ఎంలు ఈ పరీక్షలను రాయడం జరిగిందని వారందరికీ ఉద్యోగం వచ్చే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించి న్యాయం చేయాలని వారి సందర్భంగా కోరారు.మంత్రి స్పందిస్తూ వీలైనాన్ని ఎక్కువ పోస్టులను విడుదల చేయడానికి ప్రయత్నిస్తామని అధికారులతో రిపోర్టు తెప్పించుకొని ఖాళీ పోస్టులన్నింటిని నియమిస్తామని వారు యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోట రామాంజనేయులు,రాష్ట్ర అధ్యక్షురాలు జె పద్మ,ప్రధాన కార్యదర్శి శ్యామల,సహాయ కార్యదర్శి తస్వీర్ సుల్తానా,సువర్ణ,సుమిత్ర,భాగ్య,పద్మ తదితరులు పాల్గొన్నారు

# శిధిలావస్థకు చేరిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు- జూలకంటి రంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా : జనవరి:04




గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో పట్టణ పేద ప్రజల కోసం నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం సిపిఎం బృందంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేడు సంవత్సరాల క్రితం పేద ప్రజల కోసం డబుల్ బెడ్ ఇండ్లు నిర్మించారని, అక్కడ మౌలిక వసతులు లేకపోవడంతో పంపిణీ చేయలేదని, దీంతో ఆ ఇండ్లు శిధిలావస్థలో చేరుకున్నాయన్నారు అప్పటినుండి ఆ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేశామని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఆ ఇండ్ల విషయంపై పాలకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఇండ్లు వృధాగా పడి ఉన్నాయని,వాటిని వెంటనే పేద ప్రజలకు పంపిణీ చేయాలన్నారు.గత ప్రభుత్వంలో లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని, ఆ లబ్ధిదారులకైన ఇండ్లు కేటాయించాలని, లేకపోతే ప్రస్తుత ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి వెంటనే వారికి ఇండ్లను అందించాలని డిమాండ్ చేశారు.అక్కడ రోడ్లు, డ్రైనేజీ,వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు.దానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు అందించి ఆదుకోవాలని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇండ్ల పరిశీలన చేస్తున్నామని, వీటిని పంపిణీ చేయాలని సోమవారం మండల, జిల్లా కేంద్రాలలో సంబంధిత అధికారులు కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు,మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడల పరుశురాములు, నాయకులు తిరుపతి రామ్మూర్తి,ఎండి అంజాద్, గోవర్ధనా,కోటిరెడ్డి,కోడిరెక్క మల్లయ్య, కందుకూరి రమేష్,శరబ్ రెడ్డి,రుద్ర సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 4:




మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ ను ఈరోజు నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్నపత్రాల సీల్డ్ కవర్ ను మండల విద్యాధికారి నీల కంఠం గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. తెలుగుమీడియం...ప్రథమ స్థానం టి.సంజన, నాగసన్ పల్లి,ద్వితీయ స్థానం డి . విశాల్ జడ్పీ హెచ్ ఎస్ వెంకటయపల్లి,తృతీయ స్థానం జి . సుజాత జడ్పీ హెచ్ ఎస్ (బాలురు )నర్సాపూర్ ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానం...జి. మానస కల్వకుంట, ద్వితీయ స్థానం కే. అక్షయ్ జడ్పీ హెచ్ ఎస్ (బాలురు )తుప్రాన్,తృతీయ స్థానం.. బి. కావేరి జడ్పీ హెచ్ ఎస్ నస్కాల్, రెసిడెన్సియల్ విభాగం లో ప్రథమ స్థానం ఎన్. దశరథ్ రెసిడెన్షియల్ పాఠశాల తూప్రాన్, ద్వితీయ స్థానం కావేరి టీజి ఎం ఎస్ శంకరంపేట్( %=%) తృతీయ సంజయ్ రామస్వామి,ఎం జె పి హవెలి ఘనపూర్,ప్రైవేట్ పాఠశాలల విభాగం నుండి,ప్రథమ కే. సృజన గీత స్కూల్ చేగుంట ద్వితీయ,సాయి కష్యప్ గీత స్కూల్ చేగుంట తృతీయ మహాలక్ష్మి, శ్రీ కృష్ణ వేణి స్కూల్ చేగుంట గెలుపొందిన విద్యార్థులకు డి ఈ ఓ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడానికి, పర్యావరణ పరిరక్షణకు, మంచి పౌరులకు తీర్చిదిద్దడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉపయోగపడే విధంగా బోధించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలోఏ.ఎం. ఓ సుదర్శన్ మూర్తి,టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మెదక్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తిరునగిరి నర్సింలు , ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, టి పి టి ఎఫ్ యుటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి, పద్మారావు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ దేవయ్య, సోషల్ ఫోరం సభ్యులు రవిబాబు, సిద్ధిరాములు, శివరాజ్, కృపాకర్ రెడ్డి, సత్యనారాయణ,దేవి సింగ్,శ్రీనివాస్ ,ప్రసాద్ రెడ్డి, సంజీవ్,సాయిలు లింగం,ఆంజనేయులు, స్వరూప రాణి, పోచయ్య, వీరేశం, రఫీ, రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రాష్ట్ర విద్యాపరిశోధన మండలి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక శనివారం పదవ తరగతి విద్యార్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రం అమర్చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివే ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల ప్రభుత్వ యాజమాన్యంలోని అన్ని రకాల పాఠశాల విద్యార్థులు, గురుకులాలు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ స్కూల్ పాఠశాలలలో చదివే విద్యార్థులందరూ ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఆంగ్ల మద్యమం రెసిడెన్సిల్ విభాగంలో పి . సింధూజ ప్రథమ బహుమతి (కే జి బి వి రామగిరి) ఆర్. స్నేహిత ద్వితీయ బహుమతి (టి జి ఎం స్ అంతర్గం)ఆర్. అర్పిత తృతీయ బహుమతి (టి జి ఎం స్ లింగాపూర్ )ఆంగ్ల మద్యమం జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ విభాగంలో..జి. అనూష ప్రథమ బహుమతి ( జడ్.పి.హెచ్.ఎస్ బాలికల జూలపల్లి)ఎండీ. సోహెల్ ద్వితీయ బహుమతి (జడ్పీహెచ్ఎస్ బాలికల జూలపల్లి) పి. సాయి ప్రసాద్ తృతీయ బహుమతి (జడ్పీహెచ్ఎస్ బాలికల జూలపల్లి) తెలుగు మద్యమం విభాగంలో ఇ. అమృత ప్రథమ బహుమతి (జడ్.పి.హెచ్.ఎస్ నిట్టూరు) బి. రాహుల్ ద్వితీయ బహుమతి (జడ్.పి.హెచ్.ఎస్ సుల్తానాబాద్)ప్రభుత్వ విభాగం ఉర్దూ మద్యమంలో 1) సెహజాడిజాస్రే ప్రథమ బహుమతి ( జడ్పీహెచ్ఎస్ బాలికల ఉర్దూ మద్యమం సన ద్వితీయ బహుమతి (జడ్.పి.హెచ్.ఎస్)రామగుండం ఉర్దూ మద్యమం జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షకు మూడు క్యాటగిరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జనవరి21న జరిగే ప్రతిభ పాటవ పరీక్షకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎన్ఓ షేక్, మండల ఎంఎన్ఓ ఆగయ్య,ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు::రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్

రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 04/01/25.







రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%ఢ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల పాఠ్యాంశం లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విస్తృతంగా జిల్లా ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు,రంగోలి, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథుల చే గ్రామ గ్రామాన పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను అంబులెన్స్ లో ఏ ఆసుపత్రికి తీసుకవెళ్లలో తెలిపే విధంగా ఆసుపత్రుల వివరాల బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు.జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. జాతీయ రహదార్లు, ఆర్.టీ.సి. లలో కంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మాచారెడ్డి బాలుర వసతి గృహం లో హెల్త్ క్యాంపు నిర్వహణ.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. 04/01/25.

ఈ రోజు ఉదయం 10.00 గం. లకు ప్రభుత్వ వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహం మాచారెడ్డి నందు డాక్టర్ ఆదర్శ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో (46) మంది విద్యార్థులు మరియు హెచ్ డబ్ల్యూ లు. ఓ చక్రధర్ మరియు హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు మరియు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి-4-25 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద చెరువు కట్టకు అనుకుని ఉన్న స్మశాన వాటిక (వైకుంఠధామం) ను పరిశీలించి అక్కడ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మనిషి చివరి మజిలీ ఘట్టం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం: మహిళా అభ్యున్నతికి పునాది



టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాబాద్ గురుకుల పాఠశాలలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాళ్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళా అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు.అదునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సామాజిక న్యాయం, విద్య, మహిళా హక్కుల కోసం ఆమె పోరాటం సమాజానికి మార్గదర్శకమని వివరించారు. సావిత్రిబాయి పూలే కులవివక్ష, పితృస్వామ్య వ్యవస్థలపై పోరాడి మహిళల విద్యాభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని లక్ష్మీనివాస్ అన్నారు.అదేవిధంగా, తెలంగాణ ప్రభుత్వం మహిళా విద్యకు ప్రాధాన్యం ఇస్తూ సావిత్రిబాయి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో, సమాజంలో మహిళల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు.ప్రిన్సిపల్ బి. వినోల,ఉపాధ్యాయులు గౌతమి, క్రాంతి, రాధిక, జంగమ్మ,ఇతర గౌరవనీయులు,సావిత్రిబాయి పూలే సేవలకు ఘనంగా నివాళులు అర్పిస్తూ ఈ కార్యక్రమం ముగిసింది.



## రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటాలి

మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి : ఎద్మ శ్రీను యాదవ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈనెల 4 తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ కోరారు. జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని పిసిసి మాజీ అధికారం ప్రతినిధి ఎడెల్లి విఘ్నేష్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర నాయకులు పెర్మల పవన్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# త్వరలో అన్ని రాజకీయ పదవులు భర్తీ చేస్తాం: కేఎల్ఆర్ తో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కొత్త సంవత్సరం మర్యాద పూర్వకంగా కలిసిన నేతలు పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు: కాంగ్రెస్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 04-25 చిక్కిరి శ్రీకాంత్



వచ్చే స్థానిక సంస్థల (పంచాయతీ) ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తామని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కొత్త సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నివాసంలో లక్ష్మారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా ఇరువురి నేతలు పార్టీ పదవులు, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, గెలిచే అంశాలపై చర్చించారు.మహేశ్వరం నియోజకవర్గంలో బూత్ స్థాయిలో కమిటీలు, ఇన్చార్జులు, గ్రామ పార్టీ పెద్దల సమన్వయం, పార్టీలో చేరికలు, కొత్త - పాత వారి మధ్య సమన్వయ కమిటీలను వేసినట్లు పీసీసీ అధ్యక్షుడి దృష్టికి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తీసుకెళ్లారు. పార్టీ సహా అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేసి నాయకత్వాన్ని పల్లె, డివిజన్, మండల, జిల్లా స్థాయిలో బలోపేతం చేయాలని కె ఎల్ ఆర్ కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వారియర్స్ ను వినియోగించుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సహా కె ఎల్ ఆర్ అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పర్యటనపై మంత్రి సీతక్క సంతృప్తి

షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రజా గొంతుక



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పర్యటనలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం మధురాపురం, నందిగామ మండలం వీర్లపల్లి, అప్ప రెడ్డి గూడ, చేగురు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ముఖ్యాంశాలు.రూ. 35 కోట్ల 13 లక్షల నిధులతో అభివృద్ధి పనులు.బీటీ రోడ్లు.సీసీ రోడ్లు.వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాలు.పర్యటనలో మంత్రికి కార్యకర్తల గణనీయ స్వాగతం.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మద్దతు పొందుతున్నాయని మంత్రి సీతక్క సంతృప్తి వ్యక్తం చేశారు.మంత్రివర్యులు చెప్పిన మాటలు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, భవిష్యత్తు తరాలకు కాంగ్రెస్ కంచుకోటగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కార్యక్రమ విశేషాలు..పర్యటన అనంతరం మంత్రి సీతక్కకు భోజనం స్వయంగా ఎమ్మెల్యే శంకర్ వడ్డించడం ప్రత్యేక ఆకర్షణ.కార్యక్రమంలో పాల్గొన్న వారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిమాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ప్రియాంక,ఇతర మండల నాయకులు.ఈ పర్యటనలో కార్యకర్తల ఉత్సాహం, నాయకుల సమన్వయం కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు.

# ప్రశ్నించడం ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢ విల్కుతుంది

తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ప్రశ్నించడం ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతుందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు.సూర్యాపేటజిల్లా కేంద్రం లోని కుడకుడలో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వేదిక కన్వీనర్ ఎల్, భద్రయ్య అధ్యక్షతన "ప్రభుత్వాలు, ప్రజాస్వామిక విలువలు"అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. వక్త తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ప్రశ్నించడం ద్వారానే ప్రజాస్వామ్యం బతుకుతుంది అన్నారు. మత రాజ్యాల నుండి నేటి ఆధునిక రాజ్యాల వరకు అనేక పరిణామాలు,పోరాటాలు ప్రాణ త్యాగాలు అనంతరం ప్రజలకు రాజ్యాంగం రూపంలో అందరికీ సమన్యాయం ప్రసాదించబడింది అన్నారు. ఆ రాజ్యాంగ విలువలు అయిన స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం, లౌకిక, గణతంత్ర భావనలు అమలు కొరకు సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక లాంటి మరెన్నో పౌర, ప్రజాస్వామిక సంస్థలు ప్రభుత్వాలను ప్రశ్నించాలి. వాటి కంటిలో నలుసులా మారాలి.లేకపోతే తిరోగమనం తప్పదు అన్నారు. కులానికి ఒక న్యాయం చెప్పబడిన మనుధర్మం ప్రజల నెత్తిన స్వారీ చేయడం ఖాయం అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసులు, పేదలు బాధలు పడక తప్పదు అన్నారు.ఇప్పటి వరకు సాధించిన హక్కులు అన్ని కోల్పోక తప్పదు అన్నారు. సావిత్రి భాయ్ పూలే, జ్యోతి రావు పూలే దంపతుల ఆశయాలను ఈ వేదిక ముందుకు తీసుకుపోవాలి అన్నారు. వివక్ష లేని సమాజం ఆవిష్కరణ కు కంకణ బద్దులు కావాలి అన్నారు.ఈ కార్యక్రమం లో వేదిక కో కన్వీనర్ డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య, టిఫిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పని కృష్ణ రెడ్డి,ఆర్ రామనర్సయ్య, పి వీరన్న, బి. వి రావు, జె. రమణ, అరుణ జ్యోతి ,కె యోగానంద్,కె వేణు, జి ఆనంద్ భాస్కర్, బండారు శ్రీనివాస్,షిరగాని యాకయ్య బి.క్రాంతికుమార్,షేక్ ఉమర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు బెల్లంకొండ హరికృష్ణ, చామకూరి నర్సయ్య, కరీం, వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి .ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

## ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ సంక్రాంతి పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో పాశ్చాత్య పోకడలతో మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల కొంతమేరకు నిర్లక్ష్యం ఏర్పడుతుందని, ఇలాంటి పరిస్థితికి స్వస్తి చెప్పేందుకే మన పండుగలు యొక్క విశిష్టతను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే మన సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతులు అత్యంత ఇష్టంతో జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పాడి పంటలతో సుఖసంతోషాలతో ప్రతి ఇంట సిరులు పండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పల్లెటూరి వాతావరణం, చేదబావి, పిండి వంటలు, గోదాదేవి కళ్యాణం, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పండుగను ప్రతిబింబించే నాట్యాలు, నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనవరి 12,13,14 సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే

ఆశీర్వద సువార్త స్వస్థత సభల గెట్ టూ గెదర్ కరపత్రం ఆవిష్కరణ బిషప్ సాల్మాన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. బి. జోవహర్ పాల్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. డా. జలగం జేమ్స్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట

పట్టణ కేంద్రం లోని రెవ. డా. పి. జాన్ మార్క్ డబ్ల్యూ. యం. ఇచర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు జరిగే సభల నిమిత్తం గెట్ టూ గెదర్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఈ మిట్టింగ్ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, పాస్టర్ బి. జోవహర్ పాల్,రెవ. మిట్టగడుపుల హాజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా ధరవత్ లాకు నాయాక్ లు ప్రార్థించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పాంప్లెట్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు,పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ తలకప్పల దయాకర్, పాస్టర్ బానోత్ శామ్యూల్,బానోత్ సుధాకర్,ధరవాత్ నాగు నాయక్,పాస్టర్ యం.రూబెన్,పాస్టర్ కొండేటి లాజర్,సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ.


ఎమ్మెల్యే విజయరమణ రావు. ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పలు రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి శనివారం రోజున పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు=మాట్లాడుతూ,సుల్తానాబాద్ పట్టణంలో ఇప్పటికే రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రూ.2.70 కోట్లను మంజూరు చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణంలో భాగంగా రోడ్డును వెడల్పు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా, ఎంపీడీవో కార్యాలయం చౌరస్తాలను ఐర్లాండ్ నమూనాలో అభివృద్ధి చేయడం జరుగుతుందని, మధ్యలో డివైడర్ నిర్మిస్తామని చెప్పారు. ఇందుకోసం అదనంగా రూ.2.50 కోట్ల నిధులను సమకూర్చనున్నట్టు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీకీ అదనంగా కేటాయించిన రూ.5 కోట్లతో పలుచోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. పట్టణంలోని చెరువును రూ.12.50 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేస్తామన్నారు. పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రూపురేఖలను మార్చడమే తన లక్ష్యమన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో సుల్తానాబాద్ అభివృద్ధి పట్ల పాలకులు సవతి తల్లి ప్రేమ చూపించారని ఎమ్మెల్యే అన్నారు. దీంతో పట్టణం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. తాను పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రూపురేఖలు మార్చుతానని ఆయన స్పష్టం చేశారు. రోడ్ల వెడల్పు సహకరించిన ఇండ్ల యజమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తా

తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవిప్రజా గొంతుక న్యూస్, (జనవరి 4) సూర్యాపేట:



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా పాటుపడతానని తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రామి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య హైదరాబాదులోని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తనను నియమించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె తెలిపారు. తనను నియమించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులు కోడి సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను నియమించటంతో బాధ్యత మరింత పెరిగిందని నమ్మకంతో ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్నానని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు అమలు అయ్యే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే యూసుఫ్ షరీఫ్, అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ, తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి భారిఖాన్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమృనాయక్, ఉపాధ్యక్షుడు మామిడి శెట్టి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కట్ట రాజన్న, మేడబోయిన గంగయ్య, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు కంచుగట్ల దశరథ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శనివారం చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, 270 చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 137 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కళ్యాణ లక్ష్మి పేదలకు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తాసిల్దార్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల పురపాలక సంఘం 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ- భాస్కర్ ముద్రించిన2025 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్) నుమునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తమ కరకమలంలచే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు మంచిగా పండాలని నియోజకవర్గంలోని ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండాలని గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు మూసివేసే విధంగా ప్రజలలో చైతన్యం తేవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల పురపాలక సంఘం18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురుస్వామి నాయకులు కాసోజు లింగాచారి గుర్రం వెంకటేశం కాసోజు గోవర్ధనచారి సుక్క సుదర్శన్ ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్

జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్ కార్యదర్శి ఎల్, సతీష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



నల్లగొండ జిల్లా అండర్ 11,15. బాల, బాలికలకు చెస్ టోర్నమెంట్ జనవరి 5న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్, సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు అండర్ 11, 15 బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్స్, మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అంది ఇస్తామని మరియు ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కోతి మాధవి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కోతి మాధవి నియమితులయ్యారు.హైదరాబాదులో సావిత్రిబాయి పూలే 104వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య లు నియమించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా కార్యదర్శులు గా తండు దేవిక, దేప సరిత, గూడూరు ఉమారాణి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమను నియమించిన తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర కమిటీ, తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కమిటీ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు అమలయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

# పోటీ పరీక్ష లలో జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందుకున్న త్రినిటి విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం, గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరవ పరీక్ష పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలలో త్రినిటీ విద్యార్థులు సాధించిన స్థాయిలను బట్టి ప్రథమ స్థానంలో %ూా%.మనోజ్, ద్వితీయ స్థాయిలో.వివేకాదిత్య, ఆదిత్య, తృతీయ స్థాయిలోఅక్షర,.భవ్యశ్రీ,లాస్య శ్రీ, ప్రణీత్, పూర్ణచంద్రా లను జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించి ఇదే విధంగా అన్ని సబ్జెక్టుల్లో ప్రతిభ చూపి, భవిష్యత్తులో సివిల్స్, గ్రూప్ పరీక్షలకు పదవ తరగతి విద్యార్థులను ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశం అని గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల చైర్మన్ కె వి బి కృష్ణారావు పాల్గొన్నారు.



# తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సరపు క్యాలెండర్ ను అచ్చంపేట డివిజన్ స్థాయిలో అచ్చంపేట మండల విద్యాధికారి పి.జీవన్ కుమార్,తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పి.జీవన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి మంచి ప్రగతిని సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను అయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ పెంట్యా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అరవిందరావు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, మల్లారెడ్డి రామ్, గోపాల్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్, శివ, రమేష్ రాథోడ్, సతీష్ కుమార్, రాజేష్ చంద్రశేఖర్, సతీష్, మంద రమేష్, భరత్, భాస్కర్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామారావు, నాచ,లాలు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత... ప్రతి ఒక్కరి బాధ్యత

శాయంపేట ఎస్సై పరమేశ్వర్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 04

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తల్లిదండ్రులు బయటికి వెళ్లేటప్పుడు హెల్మెట్ తీసుకోని వెళ్లాలని తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అతివేగంతో డ్రైవింగ్ చేయొద్దని తగు సూచనలు చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి కార్యకర్తల అభిప్రాయ సేకరణ

వలిగొండ.జనవరి 4 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో సంస్థగత ఎన్నికల్లో భాగంగా మండల కమిటీ ఎన్నికల నిమిత్తం కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టడానికి మండల ఎన్నికల ఇన్చార్జులుగా బిజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ మండల అధ్యక్షుని ఎన్నిక మండలం కమిటీ ఎన్నిక కోసం బిజెపి సీనియర్ నాయకులు బూతు అధ్యక్షులు మండల కమిటీ సభ్యులతో అభిప్రాయాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో.బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్. బిజెపి సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి గౌడ్ దంతూరి సత్తయ్య గౌడ్ రాచకొండ కృష్ణ సీలోజు శ్రీరాములు బచ్చ శ్రీను . లోడే లింగస్వామి వివిధ మోర్చాల పతాధికారులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట పట్టణంలో పలు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా ప్రభుత్వ హయాంలో అచ్చంపేట పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,కౌన్సిలర్ గౌరీ శంకర్,ఆకుల వెంకటేష్,బాబా,శివ సుంకరి బాలరాజ్, సోమ్లా నాయక్, రమేష్ యాదవ్,రాఘవులు,కో ఆప్షన్ షమీం,సీనియర్ నాయకులు మేరే శ్రీనివాసులు, మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఒరవడి తో సూర్యాపేట చౌరస్తా

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ప్రపంచ యుగములో మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యాపార రంగంలో ఆర్థికముగా అభివృద్ధి చెందుటకు సూర్యాపేట చౌరస్తా ఎంతగానో ఉపయోగపడుతుందని సినీ నటుడు, కెమెరామేన్ సుధాకర్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో నిర్వాహకులు కన్నె కంటి భవానీ సందీప్, సంతోష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట చౌరస్తా యాడ్ ఏజెన్సీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మీరు ఏదేని వ్యాపారంగంలో అభివృద్ధి చెందాలంటే ప్రజలకు పబ్లిసిటీ అవసరమన్నారు.బ్రాండింగ్, ప్రమోటింగ్, యాడ్స్ లకు సంబంధించి సూర్యాపేట చౌరస్తా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఒక చిన్న వీడియో యాడ్ తో సోషల్ మీడియా ద్వారా మీరు అనుకున్న ప్రాంతంలో మీ వ్యాపారం అభివృద్ధి చెందేలా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరాచారి, అక్కెనపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# లబ్దిదారునికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ నీ అందజేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:

శనివారం రోజున పరిగి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా చౌడాపూర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన ఎన్ శ్రీను కి 10500 రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ నీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన చికిత్స ను చేయించుకోడానికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్,మండల ఉప అధ్యక్షులు నరసింహ నాయక్,మండల బీసీ సెల్ అధ్యక్షులు లింగం,సీనియర్ నాయకులు సూర్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఉచిత కంటి వైద్య శిబిరం

ఎల్.వి.ప్రసాద్ హాస్పటల్ యజమాన్యం ఆధ్వర్యంలో కంటి పరీక్షలు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 04-25 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఎల్.వి. ప్రసాద్ హాస్పటల్ యజమాన్యం ఆధ్వర్యంలో 60 సంవత్సరాల పైబడిన వృద్ధులందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# యు టి ఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు


ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు సందర్భంగా కాకినాడకు బయలుదేరిన 9వ రాష్ట్ర మహాసభ పతాక జాతాకు చౌటుప్పల్ లో ఘన స్వాగతం పలికిన టి ఎస్ యు టి టి యాదాద్రిభువనగిరి జిల్లా శ్రేణులు ఈ సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ. రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ సందేశమిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఆశాస్త్రీయమైన ఎన్ ఈ పి -2020 లో మతభావనలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని,కాషాయి కారణను చొప్పించారని ఈ పరిణామం భారత్ పెడరల్ వ్యవస్థకు విఘాతం కల్గిస్తుందని, దీనిలో శాస్త్రీయ ఆలోచన, ప్రశ్నించేతత్త్వం లేదని, విద్యను వ్యాపారం, కార్పొరేటికరనను పెద్ద పీటవేసే విధంగా ఉందని, నాణ్యమైన కూలిలను తయారు చేసేవిధంగా జాతీయ విద్యా విధానం -2020 ఉన్నందున దాన్ని సమూలంగా రద్దు చేయాలనీ కోరారు, అదే విధంగా సిపిఎస్ -యుపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ, ఉపాద్యాయుల సమస్యల పరిస్కారం కోసం మార్చిలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి ని అత్యధిక మెజారితో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారుపై కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య,జిల్లా కోశాధికారి ముత్యాల జిల్లా కార్యదర్శి మమత, వెంకట్ రెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి ప్రజా సంఘాల నాయకులు గోశిక కరుణాకర్ బూర్గు కృష్ణారెడ్డి, బత్తుల శంకరయ్య ఎండి రఫీ , కయీమ్ పాషా వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్,ఎస్ పరమేశం, ప్రభాకర్ మల్లారెడ్డి అనిత మేడం బిక్షపతి గారు, విశ్రాంత ఉపాధ్యాయులు అంజయ్య నాగభూషణం సత్తయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు 'కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు ' కొండంత అండ : పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 04 (ప్రజాగొంతుక) :



పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలా మారాయని పిఏసి చైర్మన్ ,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్,భారతి నగర్ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 203 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల మూడు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల నలభై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు చెక్కులను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పిఏసి చైర్మన్ గాంధీ లబ్ధిదారులకు అందజేశారు.ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో %=×% శ్రీనివాస్ , మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్ ,శ్రీనివాస్ యాదవ్, అన్వర్ షరీఫ్, ప్రసాద్ , మంత్రి ప్రగడ సత్యనారాయణ, చాంద్ పాషా, ప్రతాప రెడ్డి, నరేందర్ రెడ్డి, తిరుపతి, రజినీకాంత్, పవన్, ఫక్రుద్దీన్ మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా వాహనదారులకు 300 హెల్మెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి మాసమంతా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పోలీస్ శాఖ, స్థానిక నాయకులతో కలిసి వాహనదారులకు 300 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం నుండి హెల్మెట్ ధరించి మునుగోడు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మునుగోడు పట్టణంలో హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వాహనదారులను ఆపి తానే స్వయంగా హెలిమెంట్ తొడిగారు. ప్రమాదాల బారిన పడి యువకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు.ఉపాధి నిమిత్తం మునుగోడు పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో చాలా జాగ్రత్తగా ప్రయాణం సాగేలా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క వాహనదారున్ని కోరారు. రాబోయే రోజుల్లో రోడ్డు భద్రతపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.

# అటల్ బిహారీ వాజపేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుకు మరియు రన్నర్ జట్టుకు బహుమతులు, క్యాష్ ప్రైజ్ అందించిన సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు గారు

భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ



వాజపేయి గారి శత జయంతి సందర్భంగా డిసెంబర్ 25 న రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన అటల్ బిహారీ వాజపేయి మెమోరియల్ క్రికెట్ 7 వ ఎడిషన్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు మంచిర్యాల పట్టణంలోని శివాజీ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీశ్ బాబు మరియు బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గారు హాజరై ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన మిస్టర్ ఫ్రైస్ జట్టుకు విన్నర్ ట్రోఫీ మరియు క్యాష్ ప్రైజ్ మరియు రన్నర్ గా నిలిచిన సతీష్ స్మాషర్స్ జట్టుకు రన్నర్ ట్రోఫీ మరియు క్యాష్ ప్రైజ్ జట్టుకు అందజేయడం జరిగింది

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ప్రసాద్:




ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అంతకు ముందు ధర్మసాగర్ మండల కేంద్రంలో 35లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ధర్మసాగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 19మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 19 లక్షల 02వేల 204 రూపాయల విలువగల చెక్కులను అలాగే 16మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 98వేల 500రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు 1లక్షా 116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు ఎవరికీ కూడా రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేర్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు ఎక్కడైనా ఎవరైనా సంక్షేమ పథకాలలో కానీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కానీ అవినీతికి పాల్పడితే వెంటనే తన దృష్టికి తుసుకురావాలని తెలిపారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 10కోట్ల రూపాయలు ఈజీఎస్ నిధులు మంజూరు అయ్యాయని ఈ నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ భవనాలు సిసి రోడ్లు డ్రైనేజీలు అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు ఇందులో భాగంగానే ధర్మసాగర్ మండల కేంద్రంలో 35లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని త్వరలోనే మరిన్ని రోడ్లు కూడా నిర్మాణం చేసుకుందామని తెలిపారు. గత 15ఏళ్లుగా నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని కావున నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కావాలని దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది

/ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించ కుండా కాలయాపన చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోని కందాల రంగారెడ్డి భవనంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం మండల కమిటీ మధు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు హాజరై మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా గాని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నది రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తుందని అదేవిధంగా మండలానికి ఇంటిగ్రేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు దాని ఊసు ఎత్తడం లేదు అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్లు పెండింగ్లో ఉన్నాయి విడుదల చేయడంలో పూర్తిగా విఫ్లమైందని, చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని, అదేవిధంగా గురుకులాల్లో ప్రభుత్వ హాస్టల్లో రోజుకో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా గాని ప్రభుత్వం చూసి చూడనట్లు వివరిస్తున్నారు పేరుకే కాస్మోటిక్ చార్జీలు పెంచినమని చెప్పుకుంటారా ప్రభుత్వం ఆచరణ చూసుకుంటే ఎక్కడ కూడా అమలయ్యే పరిస్థితి లేదు, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని,రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అసెంబ్లీ సమావేశంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, 20 రోజులుగా ధర్నాలు చేస్తున్న సమగ్ర విద్య ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించి, విద్యార్థులకు చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతే జిల్లా మంత్రి అయినటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యానంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మధు, మనోజ్, ప్రకాష్,శ్రవణ్,వరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది పడకుండా రోడ్ల విస్తరణ పనులు జరుగుతాయి

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల



పట్టణం శనివారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు పట్టణంలోనీ రోడ్ల విస్తరణ పరిశీలించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల ను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతానని గోదావరి రోడ్ లో నిర్మిస్తున్న మహాప్రస్థానం, రోడ్డు విస్తరణలో భాగంగా తొలగిస్తున్న కట్టడాలను ఆయన పరిశీలించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానన్నారు. మూడేళ్ళ లోపు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని తెలిపారు. మహాప్రస్థానం పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని శివరాత్రి పండుగ లోపు పూర్తి చేస్తామని తెలిపారు. మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం గా జరుగుతున్నాయని, సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈనెలాఖరులో రాళ్ళవాగు ఇరువైపులా కరకట్ట నిర్మాణం పనులు ఆరంభించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మెయిన్ రోడ్, కూరగాయల మార్కెట్, వాటర్ ట్యాన్క్ రోడ్, శ్రీనివాస్ టాకీస్ రోడ్ రహదారి విస్తరణ పనులు ఆరునెలల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యాపారస్థులు ఇబ్బందులు పడకుండా పనులు జరిపితీరుతామని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైన్ పనులు పైలట్ ప్రాజెక్టు కింద చేపడుతున్నామని తెలిపారు. ఆరు నెలల తర్వాత వ్యాపార కూడళ్ల రూపురేఖలు సుందరంగా మారుతాయని అన్నారు. మంచిర్యాల మున్సిపాలిటి కార్పొరేషన్ గా మారితే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలుపుతానని చెప్పారు. సింగరేణి కార్మికులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తన ఆరోగ్యంపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారంపై అసహనం వ్యక్తం చేశారు. కాలుకు చిన్న ఆపరేషన్ జరిగిందని కానీ ప్రత్యర్థులు చిలువలు పలువలుగా ప్రచారం చేశారని ఆరోపించారు. ప్రజల ఆశీస్సులు తో తాను సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మాజీ ఎంపీపీ కుండే.వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 04-25

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన జననేత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, కుండే వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్ ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులలో ఎప్పుడు ముందడుగు వేస్తూ ప్రజల వెంట ఎప్పుడూ ఎల్లప్పుడూ నడుస్తూ యువకులకు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నటువంటి వ్యక్తి కుండే వెంకటేష్ అలాగే గ్రామంలో ఉన్నటువంటి స్కూల్స్ లలో గాని నందిపల్లి గ్రామ అభివృద్ధిలో పాటు పడమటి తండా గ్రామ అభివృద్ధిలో పాటు పెద్దపులి నాగారం గ్రామంలో సైతం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తూ.... హిందువులకు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలను తెలియజేస్తూ.... గ్రామ అభివృద్ధి తో పాటు జిల్లా స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరుకుంటూ.... మీ చిక్కిరి శ్రీకాంత్

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జనవరి 04



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మాంధారిపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రేణికుంట్ల సుమన్ మాతృమూర్తి రేణికుంట్ల రాజమ్మ మరణించగా వారి ఇంటికి వెల్లి ఆమె పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మరియు మరియు బాసని కైలాసం, అబ్బు భాస్కర్ రెడ్డి ,మారేపల్లి సమ్మయ్య ఇటీవల మరణించగా వారి ఇంటికి వెల్లి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా వారితో పాటు శాయంపేట మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, లత -లక్ష్మారెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, వలపదాస్ చంద్రమౌళి, మారపల్లి నందం, మారపల్లి మోహన్, కరుణ్ బాబు, సంజీవరావు,మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా డాక్టర్ జి.వి.వి సుదర్శన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అభయ ఆంజనేయ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా డాక్టర్ జి.వి.వి సుదర్శన్ ని నియమించిన సందర్భంగా.ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన చర్ల మండలం - బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు.భద్రాచలం నియోజకవర్గంలో డాక్టర్ వృత్తి లో ఉన్న డాక్టర్ సుదర్శన్ వారి సతీమణి డాక్టర్ జయభారతి సేవలు చేస్తూ,అనేక ప్రజ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు. రెడ్ క్రాస్ ద్వారా భద్రాచలం లో బ్లడ్ బ్యాంక్ కు సుమారు 30 లక్షలు ఇచ్చి ఎంతో మంది ప్రాణాలు రక్షించేందుకు సహకరించిన డాక్టర్.కి ఈ హొదాతో ఉన్నత స్థానం కల్పించారు.అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గత 5 సంవత్సరాల నుండి రాపత్తు సేవలు నిర్వహిస్తూన్న డాక్టర్,ఈ పదవి ద్వారా ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని.,అభయ ఆంజనేయ స్వామి ఎల్ల వేళల మీకు తోడుగా ఉండాలని కోరుతున్నాను.



## తిలక్ బాబు మృతి జర్నలిజానికి తీరని లోటు

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 04

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నే తిలక్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తిలక్ బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిలక్ బాబు మృతి జర్నలిజానికి మరియు మండల ప్రజలకు తీరని లోటు అని తను ఎక్కడున్నా తన ఆత్మకు శాంతి చేకూరాలని తన కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు దుప్పట్లు మరియు గిఫ్ట్ పాకెట్స్ పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సహాయంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోనీ సింగ సముద్రం గ్రామం లో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, 135 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు, దుప్పట్లు, జంతికలు, పేస్ట్ లు, బ్రష్ లు, సబ్బులు, పెన్నులు, పౌడర్, ఆటబొమ్మలు, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ లను చర్ల ఎస్ ఐ నర్సిరెడ్డి, సింగ సముద్రం ప్రధానోపాధ్యాయులు జీవీ కృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, పూజారి లక్ష్మీ నారాయణ మురళీ కృష్ణ రెడ్డి , సతిష్ సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, జీ యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పీకర్,టీపీసీసీ అధ్యక్షులకు జగదీశ్వర్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 04 (ప్రజాగొంతుక) :



ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని శనివారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు,సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్ శంభునిపేట జంక్షన్ నుండి కోటగండి వరకు రూ.80 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు,సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన వరంగల్ తూర్పు నియోజకవర్గ 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్.నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్యాదె నవీన్,సాల్లావుద్దీన్,నూరోద్దీన్,ముంతాజ్,మన్సూర్ అలీ, కంది.మోహన్,పసునూటి.కోటేశ్వర్,సత్యం,ఇబ్రహీం,ఎండి.షాముద్దీన్,అధికారులు,స్థానిక ప్రజలు ఉన్నారు.



## సిగిరిపురం గ్రామంలో మహా పడిపూజ మరియు ఇరుముడి కార్యక్రమం

ముఖ్య అతిథిగా అందెల శ్రీరాములు యాదవ్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి-04-25 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో మహా పడిపూజ కార్యక్రమం ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుంది కావున భక్తులు పెద్ద ఎత్తున రావాలని కోరుకుంటూ... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తున్నటువంటి అందెల శ్రీరాములు యాదవ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ.... యొక్క పవిత్రమైన ఇరుముడి కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటూ..... ఈ మధ్యకాలంలోనే అయ్యప్ప స్వాములు ఉండడం కోసం సన్నిధానం ఏర్పాటు చేయడం కోసం ఎంతో కృషి చేయడం జరిగింది గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్న గ్రామస్తులు సన్నిధానం నిర్వాహకులు :- చిట్టే అంజయ్య గురుస్వామి మాజీ గ్రామ సర్పంచ్ కాసుల సురేష్



## ఆదివాసి హక్కుల రక్షణ కొరకు ఉద్యమిద్దాం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

ఆదివాసీ హక్కుల కోసం ఆదివాసి చట్టాల అమలకై ప్రతి ఆదివాసి బిడ్డ ఉద్యమించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు భద్రాచలం డివిజన్ మాజీ అధ్యక్షులు సోందే మల్లు దొర పిలుపునిచ్చారు. శనివారం దుమ్ముగూడెం మండల పరిధిలోని పలు గ్రామాలలోని యువతను కలిసి ఆదివాసి చట్టాలను పరిరక్షించాలని సూచించి, చట్టాలను కాపాడాల్సిన బాధ్యత యువత పై ఉన్నదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/59 1/70 చట్టాలు అమలులో ఉన్నా వాటికి వ్యతిరేకంగా అధికారులు పనిచేస్తున్నారని, యల్ టి ఆర్ చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీలో విచ్చల విడిగా కొందరు గిరిజనేతర్లు అక్రమ బహుళ కట్టడాలు కడుతున్న వాటిపై అధికారులు చర్యలు లేవని ఆరోపించారు. అదేవిధంగా జీవో నెంబర్ 3 కొరకు ఆదివాసి యువత నిరుద్యోగులు రోడ్డెక్కి ఉద్యమించాల్సిన పరిస్థితి కచ్చితంగా ఉందన్నారు. 29 శాఖాలలో ఉద్యోగాలు 100% ఆదివాసులతోనే భర్తీ చేయాలని అన్నారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఆదివాసి సంక్షేమ పరిషత్ యువత ఉద్యమం తోన్టే సాధ్యమవుతుందని యువతకు పిలుపునిచ్చారు. కు దక్కించుకోవాలంటే ఆదివాసి సంక్షేమ పరిషత్ ద్వారానే ఉద్యమం సాధ్యమైతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, సున్నం సందీప్, కారం మురళి తదితర ఆదివాసి యువత పాల్గొన్నారు.



## బీసీ ఇంటలెక్చువల్ పోరం వర్క్ షాప్ ను విజయవంతం చేయండి

తీన్మార్ మల్లన్న టీమ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కౌటం రవి
ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జనవరి 04

హనుమకొండ జిల్లా ఆదివారం హైదరాబాదులో ఘట్కేసర్ లో జరిగే బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ కు త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేయబోతున్న బీసీ, ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులు అందరూ ఇంటలెక్చువల్ పోరం వర్క్ షాప్ కు తప్పకుండా హాజరై గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందిగా హాజరైన వారిని తీన్మార్ మల్లన్న టీం ప్రత్యేక బాధ్యత తీసుకుంటుందని భూపాలపల్లి తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు కౌటం రవి తెలిపారు.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ లతో సమీక్షా సమావేశం నిర్వహించిన సిపి .

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం





కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ లతో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకొని, జైల్ అథారిటీస్, కోర్టు స్టాఫ్ , సంబధిత అధికారులతో సమన్వయ%శీ% తో కోర్ట్ లో ప్రవేశపెట్టాలని, నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి కోర్టు లైజన్,కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టులో డిస్పోజలైన కేసులను ( నిర్దోషి, చర్య రద్దు, అడ్మిషన్, రాజీ లోక్ అదాలత్, నేరారోపణ వివరాలు, విడుదల, రద్దు, ఉపసంహరణలు) సి ఓ ఈ ( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ) లింకు నందు తప్పకుండ అప్లోడ్ చేయవలనని అన్నారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ అధికారులు లు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ కార్యాలయాలలో ఖాళీగా ఉన్నా పోస్ట్ లను భర్తీ చేయాలి.

విద్యుత్ ఉన్నతాదికారులకు ఖాళీ స్థానాలు కనిపించడం లేదా ? బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్.

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



చర్ల సెక్షన్ (సబ్ డివిజన్ ) స్థాయిలో ఉన్న విద్యుత్ అధికారు లు క్రింది స్థాయి ఉద్యోగులతో చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్యకమాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలో పర్యటణలో బాగంగా ఆయన దృష్టికి వచ్చిన విధ్యుత్ అధికారుల కొరత గురించి ఆయన స్పందిస్తూ చర్ల సెక్షన్ ( సబ్ డివిజన్) పరిధిలోని చర్ల,దుమ్ముగూడెం మండలాలో విధ్యుత్ ఉద్యోగుల పోస్ట్ లు ఖాళీ గా ఉన్నా పై స్థాయి అధికారులు,ప్రభుత్వం పూరించక పోవడం ఏజెన్సీ ఆదివాసీ ప్రజల పట్ల వివక్షే అని అన్నారు. ప్రకృతి విపత్తులు ఎక్కువగా సంభవించే గోదావరి పరివాహక,అటవీ ప్రాంత చర్ల సబ్ డివిజన్ లో క్వాలిఫైడ్ విధ్యుత్ ఉద్యోగుల అవసరం ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం దృష్టి సారించక పోవడం దురదృష్టకరం అన్నారు. సాదారణ బదిలీలలో ఏజెన్సీకి తొలి ప్రాధాన్యత అని నిభందనలలో ఉన్నప్పటీ ఉన్నతాధికారులు పాటించక పోవడం విధినిర్వహనలో వారి నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. చర్ల సబ్స్టేషన్ సత్యనారాయణపురం సబ్ స్టేషన్ ఆర్టిజెన్సీగా పనిచేస్తున్నటువంటి పని విధానంలో నలుగురు ఉండవలసినటువంటి వీరిలో ఇద్దరు మాత్రమే పని చేయడం జరుగుతుంది అలాగే దుమ్మగూడెం మండలం పర్ణశాల సబ్ స్టేషన్ దుమ్ముగూడెం సబ్స్టేషన్ ఆర్లగూడెం సబ్స్టేషన్ కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది అంత మాత్రమే కాదు రెగ్యులర్ ఎంప్లాయిస్ లో ఇదే కొరత ఏర్పడింది పర్ణశాల సబ్స్టేషన్ పరిధిలో జూనియర్ లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మెన్,అసిస్టెంట్ లైన్ మెన్ ,తో పాటు ఔట్ సోర్సింగ్ ద్వారా అన్ మ్యాండ్ ఉద్యోగి నియామక అవకాశం ఉన్నా ..నియమించుకోకుండా ఒకరిద్దరు ఉద్యోగుల సహాయంతోనే పనులన్నీ చేయిస్తున్నారని ఎక్కువ పరిమితి కలిగి ఉన్నటువంటి ప్రాంతం ఉన్నటువంటి చర్ల దుమ్ముగూడెం మండలాల్లో తక్కువ సిబ్బంది ఉండటం చేత జరుగుతున్న ప్రమాదాలను వారిని బాధ్యులుగా చేసి మానసికమైన ఒత్తిళ్లకు గురి చేస్తున్నారు తద్వారా ఆర్థికంగా శారీరకంగా మానసికంగా కృంగిపోతున్నారు ఇది భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 21 ఉల్లంఘనేనని అన్నారు. ఆర్టికల్ 21 వెట్టి చాకిరీని వ్యతిరేకిస్తుందని రాజ్యాంగ ఉల్లంఘన కు పాల్పడుతున్న ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. చర్ల సబ్ డివిజన్లో సెక్షన్ లో ఉండవలసిన సబ్ ఇంజనీర్స్ పోస్టులు ఖాళీ ఉండటం చాలా దురదృష్టకరం సబ్ డివిజన్లోని సెక్షన్ లోని అధికారులు లేకపోవడం వినియోగదారుల సమస్యల పరిష్కారంలో అంతరాయం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఏదో ఉడతా భక్తిగా అధికారులు వారి యొక్క అధికారాన్ని ప్రదర్శిస్తున్నారని ఒకరిద్దరు అధికారులతోనే పనులు ప్రమాధకరంగా జరుగుతున్నాయని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఖాళీలను పూరించాలని లేని ఎడల బిఎస్పీ ప్రజా ఉధ్యమాలను నిర్మించి కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ (%దీూా%)నియోజక వర్గ అధ్యక్షుడు కొండా. చరణ్, ప్రధాన కార్యదర్శి సామల.ప్రవీణ్, కోశాధికారి కొప్పుల. నారాయణ, బియస్పి నాయకులు కొండా. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం



రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, రవాణా, విద్యా శాఖల అధికారులు, ఆర్.టి.సి. అధికారులతో రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఈ నెల 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత అవగాహన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే గాయపడిన వారిని అంబులెన్స్ల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, అంబులెన్స్, ఆసుపత్రులు, రహదారులకు లింకేజ్ చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని, మండల, జిల్లా కేంద్రాలలో విద్యార్థులతో ర్యాలీ, రంగోలి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను విద్యార్థులకు పాఠ్యాంశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని, రోడ్డు భద్రతా నియమాలను ఒకసారి కంటే ఎక్కువగా ఉల్లంఘించిన వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో తిరిగి లైసెన్స్ జారీకి వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలపై సామాజిక మాధ్యమాల వేదికగా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎంపిక చేయబడిన పాఠశాలల్లో ట్రాఫిక్ పార్క్లు ఏర్పాటు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులను భాగస్వామ్యం చేస్తూ అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమ, నిబంధనల పుస్తకాలను స్థానిక భాషలోకి అనువదించి జిల్లా అధికారిక వెబ్సైట్లలో నమోదు చేయాలని, మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో చురుగ్గా పని చేసిన వారిని గుర్తించి జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జ్ఞాపికలు అందించి ప్రోత్సహించాలని, విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారుజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులతో ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్కుమార్, రోడ్లు-భవనాల శాఖ అధికారి రాము, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, ఎక్సైజ్ సి.ఐ., మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యానికే మా మొదటి ప్రాధాన్యత

ప్రభుత్వ వైద్యం అంటే ప్రజల్లో నమ్మకం పోతుంది ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలి /వైద్యశాఖ సమీక్షలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



విద్యా వైద్యానికి మా మొదటి ప్రాధాన్యత అని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవ అందేలా చూడాలని మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి నల్గొండ యాదాద్రి భువనగిరి జిల్లాల వైద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పటిష్టపరిచి ప్రజలకు అందుబాటులోకి ప్రజా వైద్యాన్ని తీసుకురావాలన్నారు. వీటిని పట్టిష్టపరచడానికి కావలసిన మౌలిక సదుపాయాలను తాను కల్పిస్తానని. ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా డాక్టర్లు వైద్యాధికారులు పనిచేయాలన్నారు. మునుగోడు నియోజకవర్గ వైద్యాన్ని మునుగోడు మోడల్ వైద్యం గా తీర్చిదిద్దాలని రాష్ట్రమంతా మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించేలా పనిచేయాలన్నారు. దీనికిగాను నా వైపు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పట్టిష్టపరచడంతో పాటు, నారాయణపూర్ నాంపల్లి మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం, చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా మార్చడం, మర్రిగూడెం చౌటుప్పల్ లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని పటిష్ట పరిచే విధంగా అన్ని రకాల అనుమతులు నిధులు తీసుకొస్తామన్నారు. రాబోయే కాలంలో మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించుకునేలా ప్రతి ఒక్క వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి నెలలో ఒకసారి వైద్యం పై సమీక్ష చేస్తానని ప్రజా వైద్యం వైపు ప్రజలు మళ్లేలా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డిఎంహెచ్ఓ పుట్ల మధు, యాదాద్రి డిఎంహెచ్ఓ మనోహర్, నల్గొండ డి సి హెచ్ డాక్టర్ మాతృ, చండూరు డిప్యూటీ డిఎంహెచ్వో కళ్యాణ్ చక్రవర్తి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడే

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరో పర్యాయం గెలిపించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 4) సూర్యాపేట




: ఉపాధ్యాయుల సంక్షే సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కాకినాడ లో జరుగుతున్న స్వర్ణోత్సవ మహాసభలకు హైదరాబాద్, నల్లగొండ నుండి బయలుదేరిన పతాక జాతాలు సూర్యాపేట పట్టణానికి శనివారం చేరుకున్న సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరో మారు ఖమ్మం, నల్లగొండ, వరంగల్, ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయవద్దని, 5 8 తరగతులలో డిటెన్షన్ విధానాన్ని అమలు చేయవద్దని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లు తగ్గించాలని, సేవింగ్స్ పరిధి పెంచాలని, సిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న బిల్స్ మంజూరు చేయాలని, పెండింగ్ డిఏలు మంజూరు చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకుని వెంటనే పిఆర్సి అమలు చేయాలని, సమ్మె చేస్తున్న %బూూా% ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని, గురుకుల మరియు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ ,రాష్ట్ర కార్యదర్శులు సిహెచ్. రాములు, జి నాగమణి, వి.శాంతి కుమార్, జి శ్రీధర్, రవికుమార్, వెంకటప్ప, సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ సోంబాబు, ఎస్ అనిల్ కుమార్, నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి శ్రీనివాసాచారి, పి వెంకటేశం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ముక్కెర్ల యాదయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, సాయిలు, హైదరాబాద్ జిల్లా బాధ్యులు శ్యాంసుందర్, శారద, రంగారెడ్డి జిల్లా బాధ్యులు జగన్నాథ్ శర్మ, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఆదమ్, లాలు, సూర్యాపేట మండల బాధ్యులు ఆనంద్, సైదా, టౌన్ బాధ్యులు ప్రవీణ్ కుమార్, ఉప్పలయ్య,సీనియర్ నాయకులు సోమయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 04/01/25

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం నాలుగో మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఆ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇంటింటికి సిపిఎం పేరుతో ఈ 20 రోజుల పాటు సిపిఎం కార్యకర్తలు ప్రతి ఒక్క ఇంటికి వెళ్తారని కావున ప్రజలు సహకరించాలని అన్నారు అదేవిధంగా ఈ రాష్ట్ర మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని కావున ప్రజలు ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకాట్ గౌడ్, మోతిరామ్ నాయక్, కొత్త నర్సింలు ,జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదారాబాద్ హిమాయత్ నగర్ ఏఐటీయుసీ రాష్ట్ర కార్యాలయం లో నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కౌన్సిల్ మీటింగ్

జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి



:జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్ హెచ్ ఎం)కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కౌన్సిల్ సమావేశం తేదీ 05-01-2025 ఉదయం 11 గంటలకు హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్రకార్యాలయంలో జరుగుతున్నదని కావున ప్రతి జిల్లా నుంచి ఐదుగురు చొప్పున హాజరు కాగలరు. రాష్ట్ర అధ్యక్షులు ఎం. నరసింహ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మీడియా ద్వారా తెలియజేశారు. ఈ సమావేశానికి ప్రతి జిల్లా నుండి అయిదుగురు చొప్పున తప్పక హాజరు కావలసిందిగా కోరుచున్నాము. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఎం రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించడం జరుగుతుంది. మనఉద్యోగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవాల్సినా అవసరం ఉన్నందున అందరూ తప్పక హాజరు కావలసిందిగా కోరుతున్నాము.



## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికీ శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక /కేసముద్రం /జనవరి /4

నేడు కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మోడల్ హౌస్ పనులను శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు గౌ!! శ్రీ డాక్టర్ భూక్యా మురళీ నాయక్ గారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఎంపిడిఓ క్రాంతి కుమారి,మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్,నారాయణ రెడ్డి, సిహెచ్ యాదగిరి, కాకి విజయ, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,నూకల వెంకటేశ్వర్లు,నరేటీ కొమరయ్య,యాకూబ్,రాము,రమేష్,సాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు..

## కార్మికులభవన నిర్మాణానికి కదిలిన బస్వరాజు సారయ్య

కార్మిక భవణం స్థలం కబ్జాలకు పాల్పడితే ఊరుకోం
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ శ్రామికుల పక్షమే ఉంటుంది. జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమీషనర్ ను నేరుగా కలిసి పిర్యాదు చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీశ్రేణుల్లో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన అంశం ఒకే పార్టీ నుండి ఓ వర్గం కబ్జాదారుల వైపు..మరో వర్గం కార్మికుల వైపు కార్మిక భవనం పంచాయితీ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం.ప్రభుత్వం అధికారులు ప్రజా ప్రతినిధులు కార్మికుల పక్షమా లేక కాసం పక్షమా వేచి చూడాల్సిందే.



## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ..

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 04 (ప్రజాగొంతుక) :

కీలకమైన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్‌పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు ...శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, సందయ్య నగర్, రాజీవ్ గృహకల్ప ల ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణ లను అధికారులు తొలగించారు .ట్రాఫిక్ కు ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తే కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు.. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ..ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ ,టీపీఎస్ రవీందర్ , జి షాన్ లు తెలిపారు.




## పిఆర్సి వెంటనే ప్రకటించాలి

తపస్ నూతన క్యాలెండరు ఆవిష్కరణ ప్రజాగొంతుక (పాపన్నపేట)

ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే ప్రభుత్వం పిఆర్సి ప్రకటించాలని తపస్ మండల అధ్యక్షుడు మంగ నర్సింలు డిమాండ్ చేశారు. శనివారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా తపస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నర్సింలు మాట్లాడుతూ..ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డీఏలను విడుదల చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,కూర్తివాడ,కొత్తపల్లి హెచ్ఎంలు శ్రీనివాసరావు,దత్తురెడ్డి,తపస్ నాయకులు తులసి రామ్ రాజశేఖర్,దుర్గాప్రసాద్,ఈగ శ్రీనివాస్,కనకారెడ్డి,అనిల్,యాదయ్య,మోహన్ రావు,ఇందిరా,పద్మ,మునవత్ రజిత,లక్ష్మి,అంజాగౌడ్,రమేష్ తదితరులు ఉన్నారు.

## పెరిగిన సివిల్ సప్లై హమాలిరేట్ల జీవో.ను వెంటనే విడుదల చేయాలి

సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా. విజయవంతం చేయండి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కర్యదర్శి మేకల దాస్ ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా







తాండూర్ మండలం శనివారం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాస్ ఎం ఎల్ ఎస్ లో మాట్లాడుతూ సోమవారం పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నాకు పిలుపునిచ్చినారు అనంతరం మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేసి పెరిగిన వేతనాలు ఇవ్వాలని జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని వెంటనే సమస్యను పరిష్కరించి పెరిగిన హమాలి కూలి రేట్లు ఇవ్వాలని అన్నారు. తాండూర్ ఎం ఎల్ ఎస్ పాయింట్ లో ఈ ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం మరియు పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీ రేట్లు పెంచటం జరుగుతుంది. గత ఒప్పందం ప్రకారం 01.01.2024 నుండి కొత్త రేట్ల ఒప్పందం తేదీ :04-10-2024 న జరిగిన అమలు జరగాల్సివున్నది. చర్చలు జరిపి పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాము.

మా ప్రధానమైన డిమాండ్ డిమాండ్స్:

1. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్కు 26 నుండి రూ.35/-లకు పెంచాలి.
2. 350కిలోల బెల్స్ బండల్కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి రూ.200/-లకు పెంచాలి.
3. దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచాలి.
4. ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలి..
5. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.
6. బోనస్ రూ.6500 నుండి రూ.10,000/-లకు పెంచి చెల్లించాలి.
7. రిటరైన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
8. హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి.
9. యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి 2 వేలకు పెంచాలి.
10. గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలి.
11. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసి ఎటిఎం/ఎటిఆర్లను పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

ఈ సమావేశంలో సివిల్ సప్లయిూస్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సిపిఐ మండల కార్యదర్శి సాలిగామా సంతోష్,తానీ శ్రీనివాస్,పెద్దబోయిన చేందు,మహేందర్, బానయ్య,వెంకటేష్,లక్ష్మణ్,గణేష్,అంకేశ్,సుమలత లు పాల్గొన్నారు

## నూతనంగా కొలువుల సాధించిన జూనియర్ అసిస్టెంట్లకు మండలాల్లో రెవిన్యూ కార్యాలయాలకు కేటాయింపు.

గ్రూప్ ఫోర్త్ ద్వారా జిల్లాలో 44 ఎంపిక.మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)






ఉద్యోగం పెద్దదా చిన్నదా అనేది కాదు బాధ్యతగా క్రమశిక్షణగా విధి నిర్వహణ కర్తవ్యం గా భావించాలని అదనపు కలెక్టర్ కలెక్టర్ నగేష్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రూప్ - 04%ష్ట్ర% ద్వారా జిల్లాలో 44 మంది యువత జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులుగా ఎంపిక కావడం విధి నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగం సాధించడం చాలా గొప్ప విషయమని తొందరలో వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు అన్ని మండలాల రెవిన్యూ కార్యాలయాలకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులుగా కేటాయించడం జరుగుతుందని వివరించారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగం సంపాదించడం, జిల్లాలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అత్యంత చేరువలో మీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. రెండే రెండు శాఖల ఒకటి రెవిన్యూ, రెండో వరుసలో పోలీస్ శాఖ అత్యంత కీలకంగా ఉండబోతాయని ఇందులో ప్రజలకు అవసరాల నిమిత్తం రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా ఉంటే , న్యాయపరమైన సమస్యలు భద్రతా చర్యలు పోలీస్ శాఖ సమకూర్చుందని వివరించారు జూనియర్ అసిస్టెంట్లుగా కొలువులు సాధించి భవిష్యత్తులో మీకున్న విద్యా అర్హతలతో పదోన్నతులు సాధించి మీరు చేస్తున్న శాఖకు, వృత్తికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికారాబాద్ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పోత్ ధార్ రెవిన్యూ చట్టాలు, ఆర్టిఐ యాక్ట్, సర్వీస్ మేటర్స్, బాధ్యతగా కొలువుల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లాలో గ్రూప్ ఫోర్త్ పరీక్షల ద్వారా ఎంపికైన 44 మంది జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యునస్, తాసిల్దార్, శ్రీనివాస చారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన సంవత్సరం మొదటి నెల మొదటి వారం అయినందున ధన్వంతరి గ్రామీణ వైద్యులు అందరూ ఒక్కచోట కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ సంఘం ఐక్యతకు ప్రతి గ్రామీణ వైద్యులు ఐక్యంగా ఉండి తమ యొక్క సమస్యలను సాధించుకొనుటకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రోగుల పట్ల గ్రామీణ వైద్యులు సానుభూతితో వారి పట్ల మన కుటుంబ సభ్యులు అనే భావంతో ప్రాథమిక వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. మన దగ్గరకు వచ్చేటువంటి పేషంట్లకు ప్రాథమిక వైద్యం మీద అవగాహన కల్పించాలి. గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం అందిస్తూ ప్రజల యొక్క ఆదరాభిమానాలు పొందాలని ఆయన అన్నారు. ధనార్జన ముఖ్యం కాదని సమాజసేవ ముఖ్యమని ఆయన అన్నారు. సమాజ సేవ చేయడం వల్ల ప్రజలలో గ్రామీణ వైద్యుల పట్ల మంచి అభిప్రాయాన్ని కలిగి ఉంటారు. ప్రతి గ్రామీణ వైద్యులు తమ పరిధిలోని వైద్యం చేయాలని పరిధాటి వైద్యం చేయరాదని అన్నారు. మన దగ్గరకు వచ్చేటువంటి ఎమర్జెన్సీ పేషెంట్లను ప్రభుత్వ హాస్పిటల్కు పంపించి వారిని కాపాడే బాధ్యత మనందరిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు నలపరాజు లింగయ్య బొమ్మిడిసత్తిరెడ్డి పసులయాదయ్య గంగాపురంసత్యనారాయణ నిమ్మల యాదగిరి సాతిరి శ్రీధర్ కొంగరిప్రసాద్ వెంకటేష్ యాదగిరి వెంకటేష్ మల్లేష్ నరేందర్ కృష్ణ సుదర్శన్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# సాగుదారులందరికీ రైతుభరోసా ఇవ్వాలి:

## ఆమ్ఆద్మీపార్టీ డిమాండ్. ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



ఖమ్మం:పంటలసాగుదారులైన రైతులందరికీ ఏలాంటి షరతులు లేకుండా రైతుభరోషా అమలు జరపాలని ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం స్వర్ణ సుబ్బారావు అధ్యక్షతన ఖమ్మం లోని ఆప్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం లో ఈమేరకు తీర్మానం చేశారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా అందేలా చూడాలని వారు కోరారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా రైతు భరోసా వెంటనే మంజూరి చేయాలని కోరారు. రైతురుణమాపీ సంపూర్ణంగా చేయాలని సమావేశం కోరింది. సూర్యపేట నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సమాంతరంగా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని, తద్వారా రైతుల భూములు సేద్యం కు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు. అంబేద్కర్ ను పార్లమెంటు లో అవమాన పర్చిన హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఆఫ్ జిల్లా సమావేశం డిమాండ్ చేసింది. డిల్లీ ఎన్నికల ప్రచారం కు ఉత్సాహం ఉన్న యువకులు ముందుకు రావాలని కోరారు. ఈసమావేశంలో ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు, సత్తుపల్లి అసెంబ్లీ ఇన్చార్జి ఎస్ డి ఎల్ రాంబాబు, మదిర అసెంబ్లీ ఇన్చార్జి గంధం పుల్లయ్య, పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి పసుమర్తి శ్రీనివాస్, మీడియా ఇన్చార్జి సూర్య దేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్భాగ్యులను ఆదుకుందాం - దాతృత్వాన్ని చాటుదాం

## ప్రజా గొంతుక న్యూస్ జనవరి 4/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(రుద్రంపూర్) సంపాదనలో కొంత భాగాన్ని తీసి అభాగ్యులు, అనాధల కోసం వెచ్చించడం వల్ల మనకు దేవుడు అంతకుమించి ధనాన్ని ఇస్తాడని సివిల్ డీవైఎస్ఈ అచ్యుతరామయ్య అన్నారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఎంఎస్ఆర్ ఇన్ఫ్రా అధినేత మారుతి శ్రీనివాసరావు పేదలకు బెడ్ షీట్లు పంపిణీ కార్యక్రమాన్ని మథర్ థెరిస్సా సేవా సంస్థ అధ్వర్యంలో నిర్వహించారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో వారు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి 25 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాన్ని చేసినటువంటి మారుతి శ్రీనివాసరావును ఈ సందర్భంగా వక్తలు అభినందించారు. ప్రతీ ఒక్కరూ తమకు తోచినంత సాయం చేస్తే పేదలు కూడా ఎంతోకొంత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ ఈశ్వర్, మథర్ తెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య, బోట్ల ప్రసాద్, ద్రాక్ష శ్రీను, బొజ్జం సంపత్, లిక్కి చంద్రశేఖర్, చిట్టి సంపత్ కుమార్ రెడ్డి, మునవర్, కొండ రాజు, బడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలు

క్యాంప్ కార్యాలయం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలో విద్యానగర్ నందు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ప్రతినిధులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం నందు జరిగిన వేడుకలలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గండూరి క్రపాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, వల్దాస్ జాని, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన జిల్లాసందీప్



ప్రజా గొంతుక జనగామ జిల్లాజనగామ జిల్లా కేంద్రంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి తొట్టె లావణ్య నర్సింగ్ యాదవ్ కూతుర్లు శ్రేయ, మనోజ్ఞ నూతన వస్త్రాలంకరణ, విగ్నేష్ పంచ కట్టు మహెూత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా సందీప్, జనగామ కౌన్సిలర్ మల్లవరం అరవింద్ రెడ్డి పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ చింతల మధు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ ప్రభుత్వం లో బీసీలకు అన్యాయం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బి ఆర్ ఎస్ పార్టీ ముమ్మాటికీ బీసీ ల ద్రోహి అని జనగామ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. కల్వకుంట్ల కవితకు పదేండ్ల పాటు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని బీసీలు ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డురంగ ఉందని వారు ఏద్దేవా చేసారు. శనివారం జరిగిన పత్రికా సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, నీడిగొండ శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్, ఎండీ మసూద్ దాచేపల్లి నర్సింగ రావు లు మాట్లాడారు...దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా జనాభా దమాషా ప్రకారం బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన చేపట్టి, డెడికేషన్ కమిటీ ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వారు తెలిపారు. బీసీ ల కోసం కవిత ధర్నాలు చేస్తాననడం దయ్యలు వేదాలు వల్లించినట్లుందని వారు అన్నారు. నిజంగా బీసీ ల పట్ల బి ఆర్ ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీ కి ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్, నల్లగొని కవిత, అవధూత శ్రీనివాస్, కంఠం కర్ణాకర్, నల్లగొని వేణు, పెద్దటి యాదగిరి, సూత్రమే రామకృష్ణ, బేతి కృష్ణమూర్తి, దాచేపల్లి రాజయ్య, రాగిరి సత్యనారాయణ, నీల మల్లేష్, గోలి బుచ్చిరాజు, పెద్దటి శ్రీను, కుందేన మల్లేశం, బైరగొని కనకయ్య గౌడ్, గణపురం నగేష్, నల్లగొని నర్సింహులు గౌడ్, ఎండీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కవితకు బీసీల గురించి మాట్లాడే హక్కు లేదు..

## ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఓబిసి సెల్ జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బీసీల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి, సర్కారు పెద్దపీట వేస్తుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 25 బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రూ.9200 కోట్లు కేటాయించిందని, గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఏడాది కన్న ఈసారి అద నంగా రూ.2971 కోట్లు రూపాయలను బడ్జెట్లో ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం బీసీ వర్గాల విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత పాలకులు విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన వారు మా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికిదక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.



# రూపునారాయణపేటలో సైబర్ నేరాల పై అవగాహన...ఎస్ఐ డి,రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో గ్రామ ప్రజలతో శనివారం పొత్కపల్లి ఎస్ఐ డి. రమేష్ మాట్లాడుతూ,, రాబోవు పంచాయతీ ఎలక్షన్స్ గురించి సైబర్ నేరాల పై అవగాహన నిర్వహించారు.పిల్లల వ్యవహారాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని గంజాయికి అలవాటు పడిన విద్యార్థులు క్రిమినల్స్ గా తయారయ్యే అవకాశం ఉంటుందని, పిల్లల వ్యవహారాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి వినియోగించే వారి సమాచారం అందిస్తే, వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని మార్చడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. గంజాయిని విక్రయిస్తూ సొసైటీకి ఎఫెక్ట్ చేసే వారిపై నాన్ బేయిలేబుల్ కేసులు నమోదు చేసి, పనిష్మెంట్ ఇప్పిస్తామని గ్రామంలో సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, దొంగతనాల గురించి మోటార్ వాహనాల చట్టాల గురించి మరియు రోడ్డు ప్రమాదాల నివారణకై తగు జాగ్రత్తల ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ అంకం రమేష్. మరి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.